# ధన్యులేమో!

(రచయిత : రేవళ్ల స్వామి)

నదివడ్డున గంభీరముగావుండగ, ఓ మఱ్ఱి చెట్టు, చిందులుద్రొక్కుతూ, భయంకరముగా ప్రవహిస్తుందానది. చీకటి కొండల వైపు, పాకిపోయ్యింది. నదిఅంచున, చెట్లు కూడ నిద్రించడం మొదలుపెట్టున్నె. నీలాకాశాన్ని పూర్ణమైన కాంతిలేక మిణుకు, మిణుకు మంటూ కళ్ళు దిప్పుతున్నాయి నక్షత్రాలు. ఆ మఱ్ఱిచెట్టుక్రింద జీవనానికి ముఖ్యముగు ఆహారం దొరకక, ఆకలి అనే భయంకర సమస్యను ఎదుర్కొని, అతికఠోరమయిన బాధపడుతూ చివరికి అంత్యకాలమునకు ఎదురుచూస్తోందో అంధురాలు. మాతృదేవత ఆకలిచూడలేక గుప్పెడన్నం దొరుకుతుందేమో అన్న ఆశతో వూరంతా తిరిగి, పీక్కుపోయిన ముఖంతో, శల్యాకృతితో, రిక్తహస్తాలతో తిరిగివచ్చాడు ఆ కుర్రవాడు. జీవితంలో సౌఖ్యమంటే ఏమిటో యెరుగని, కొన్ని వేల జీవులలో వీరొకరు. పిల్లవాడు ఒణుకుతూన్న హస్తాలతో, తల్లికళ్ళవెంట జలజల రాల్తూన్న అశ్రుబిందువులను తుడుస్తూఅన్నాడు. "అందరూ అసహ్యాహించుకొనేవాళ్లేకాని ఆదరించేవాళ్లెవరూ లేరు బీదవాణ్ణి" చెట్టుపైని విశ్రాంతి తీసుకొంటూన్న పిట్టలు చల్లగా వింటున్నాయి ఆ మాటలు. గర్భాలున కొన్ని మఱ్ఱికాయలు క్రింద పడ్డాయి. కాని అవి తినడానికి తినర్హంకాదూ? ఈపళ్లే తినడానికి అక్కరకువస్తే ఇలా క్రింద ప్రత్యక్షమవుతాయా? ఇంతకూ పరమాత్ముడనేవాడు ఉన్నాడా? అన్న సమస్య వారిని ఎదుర్కొంది. ఆనల్లని చీకటిలో, దూరంగా, వినిపిస్తున్నె, నక్కకూతలు. "బిడ్డా నిర్భాగ్యుడవు" అంటూ, పుండుతో బాధపడుతూన్న గొడ్డులా, వణుకుతూ, కన్నులు మూసింది ఆ నిర్భాగ్యపుతల్లి. "అమ్మా" అంటూ ఆమెశరీరంమీద పడ్డాడు ఆ దరిద్రపు బిడ్డ. తలవనితలంపుగా, మేఘాలరాపిడి వల్ల ఏకుచినుకులు ఏడుస్తూ, వారిమీదపడ్డె-ప్రక్కన ఆపేరులో పెద్ద పాము ఈదుతోంది-గట్టునవున్న కొండ డ్యాన్సుచేస్తూంది- చిన్న కాకులు నోరు తెరచి అరుస్తున్నాయి- మఱ్ఱి ఆకులు జల జల, రాలి ఆ రెండుశరీరాల పైన నాట్యం చేస్తున్నాయి— "అమ్మా" "బిడ్డా" అన్నమాటలకు పైవన్నీ స్తుతికలుపుతూ మరీమరీ ప్రతిధ్వనించాయి. ఈదృశ్యాన్నంతా చూచి మురిసిపోయింది ఆ చెట్టుపైవున్న ముసలికోతి. మలమలమాడ్చే ఆకలి మంటతో, జలజలరాలే కళ్ళనీళ్లతో, అపారమయిన, ఆకలి అనే సాగరములోపడి ఎదురు ఈదలేక మృత్యుముఖానపడ్డారు ఆ మాతాపుత్రులు. ఆకలి అనే దేవతగదా ఇంతమందిని పొట్టబెట్టుకొంది. ఇంతకీ అతిఘోరమైన ఆకలి అనే సమస్యను ఎదుర్కొని దానివల్ల వచ్చే అడ్డంకులు భరించలేక అతివిలువైన తమ ప్రాణాలను అర్పించిన ఆ మాతాపుత్రులు ధన్యులేమో!